RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శనివారం23 నవంబర్2024

Digital Edition

## ఉపాధి హామీ నిధులు దారి మళ్లించారు..



మన సాక్షి గొంతుక డెస్క్ ఉపాధి హామీ పథకం పనులను గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని, ఆ నిధులను పెద్ద మొత్తంలో దారి మళ్లించారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. జాబ్ కార్డుల జారీలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలు, నిర్లక్ష్య ధోరణిపై శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. పలు ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ సమాధానం ఇచ్చారు. ఉపాధి పథకం అనేది డిమాండ్ ఆధారిత పథకమన్నారు. నైపుణ్యం లేని మ్యానువల్ పనిని చేయడానికి కూలీనాలీ జనానికి 100 రోజులు పని కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్లో కొత్తగా పని కోసం నమోదు చేసుకున్న వారికి జాబ్ కార్డులు ఇస్తున్నామని, 100 రోజులు పని కల్పించని స్థితిలో 15 రోజులు వేతనం పరిహారం చెల్లిస్తున్నామన్నారు. జాబ్ కార్డుల జారీలో జరిగిన అవకతవకలపై తప్పని సరిగా చర్యలు తీసుకుంటామన్నారు.అక్రమార్కులపై చర్యలు తప్పవు..అసెంబ్లీలో సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 4500 కోట్ల రూపాయలు వేజ్, మెటీరియల్ కాంపౌండ్ నిధులు వచ్చాయన్నారు. జగన్ ప్రభుత్వం ?13వేల కోట్లు దారి మళ్లించిందని.. ఈ అంశంపై లోతైన విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పనులను ఉపాధిహామీతో అనుసంధానం చేస్తామన్నారు. కాలువల్లో తూడు తొలగింపు పనులను డిస్ట్రిబూటర్ కమిటీలు చేపడుతాయని, కానీ తూడు తొలగింపు పనులు అత్యవసరమైతే స్థానిక ఎమ్మెల్యే కోరితే ఆ పనులు చేపట్టవచ్చన్నారు. ఇక శ్మాశాన వాటికల్లో పనులను ఉపాధిహామీతో అనుసంధానం చేస్తామన్నారు. పాఠశాలల కాంపౌండ్ వాల్ నిర్మాణాల తర్వాత శ్మశాన వాటికలకూ ప్రహరీ గోడలు నిర్మించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని, తాగునీరు, వైద్యం తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామన్నారు.



## ప్రియాంక, రాహుల్ తో బీజేపీకి ఇక నిద్రలేని రాత్రులే

మన సాక్షి గొంతుక డెస్క్ కేరళలోని వయనాడ్ లోక్ సభ ఉపఎన్నికలో కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన ప్రియాంక గాంధీపై ఆ పార్టీనేత సచిన్ పైలట్ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రియాంకాగాంధీ కచ్చితంగా విజయం సాధిస్తారని సచిన్ పైలెట్ పేర్కొన్నారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు కామెంట్లు చేశారు. 'వయనాడ్ నుంచి ప్రియాంక ఘన విజయం సాధించాలని అందరం ఎదురుచూస్తున్నాం. ఆమె చాలా ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నారు. గతంలో ఎన్నికల బరిలో నిలవకపోయినా.. రాహుల్‌గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా విస్తృతమైన ప్రచారం చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా క్యాడర్‌ను చైతన్యపరచడంలో ఆమె తన సత్తా చూపారు. పార్లమెంట్‌లో కేరళలోని ప్రజల కోసం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువకుల కోసం ఆమె తన గళాన్ని విప్పుతారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ ఉండటంతో ప్రభుత్వం మరింత జవాబుదారీతనంగా వ్యవహరించే పరిస్థితి నెలకొంది. ఇక, పార్లమెంటులో రాహుల్, ప్రియాంకలు కలిస్తే బీజేపీ, ఎన్డీఏలకు నిద్ర లేని రాత్రులే మిగులుతాయి' అని ఆయన తెలిపారు.

## ప్రభుత్వంలో నా స్థానం 11



### మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

మన సాక్షి గొంతుక డెస్క్

ప్రభుత్వంలో తన స్థానం 11 అని రెవెన్యూ, గృహ, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం సెక్రటేరియట్‌లో నిర్వహించిన మీడియా చిట్‌చాట్‌లో ఆయన అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ తర్వాత స్థానంలో ఎవరు ఉన్నారని ఎదురైన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. నా స్థానం 11 అని వివరించారు. రెండో స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావొస్తున్న సందర్భంగా డిసెంబర్ 7లోపు మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని పొంగులేటి వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే పలు కీలక బిల్లులను ఆమోదించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కొత్త ఆర్వోఆర్ బిల్లుకు ఆమోదం తెలిపి చట్టం చేస్తామన్నారు. డిసెంబరు నుంచే కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి వస్తుందని స్పష్టంచేశారు.ఇటీవల సీఎంతో జరిగిన సమావేశంలో ఆర్వోఆర్ ముసాయిదాపై స్వల్ప చర్చ జరిగిందని మంత్రి క్లారిటీ ఇచ్చారు.



## ప్రభాస్ ఎవరో తెలియదు

మన సాక్షి గొంతుక డెస్క్ బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా..ఈ రోజుకు నాకు ప్రభాస్ అంటే ఎవరో తెలియదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఏ రోజైతే కేసు పెట్టానో ఆ రోజే నేను ప్రభాస్‌ను ఇంత వరకు చూడలేదని చెప్పాను.ఈ రోజుకు కూడా తను ప్రభాస్ అంటే ఎవడో తెలియదు. ఈ రోజుటికి కూడా అదే చెబుతున్నా. ఆ రోజు నా బిడ్డలపై ప్రమాణం చేసి చెప్పాను. తనకు ప్రభాస్‌తో సంబంధం లేదని, ఈ రోజు కూడా ప్రమాణం చేసి చెబుతున్నా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జగన్‌కు ఇవన్నీ తెలిసి కూడా తనకు క్యారెక్టర్ లేనట్టు, తనకు ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్టు గత ఐదేళ్లల్లో మీ సైతాన్ సైన్యం చేత ప్రాపంగా చేయించలేదా అని జగన్‌ను నిలదీశారు. ఇదా చెల్లెలపై ఉన్న ప్రేమ అని జగన్‌ను ప్రశ్నించారు.రాజకీయాల కోసం ఏదైన చేయడానికి జగన్ సిద్ధపడుతారని మండిపడ్డారు. మీకు మీరే సాటని జగన్‌పై ధ్వజమెత్తారు. బాలకృష్ణా ఇంటి నుంచి, ఆ ఐపీ అడ్రెస్ నుంచి తనపై తప్పుడు ప్రచారం జరిగిందని, కేసు పెట్టానని, కావాలంటే తన మాటల్లోనే వినండి అని జగన్‌మోహన్‌రెడ్డి చాలా ఎంటర్‌టెయినింగ్ గా ఒక వీడియో క్లిప్‌ను కూడా వేయడం జరిగింది. చాలా సంతోషం. కానీ నీకు నిజంగానే చెల్లెలు మీద ప్రేమ ఉంటే.. చెల్లెపైన తప్పుడు ప్రచారం జరిగింది అని మీరు నమ్మి ఉంటే, మీకు తెలిసి ఉంటే.. ఆ హిస్టరీ జరిగిన తర్వాత మీరు ఐదేళ్లు సీఎంగా ఉండి ఏమి గాడిదలు కాసారని జగన్‌ను నిలదీశారు. ఎందుకు బాలకృష్ణ మీద విచారణ జరపలేదని ప్రశ్నించారు. చెల్లెలు మీద ఇప్పుడు ప్రేమున్నట్లు మాట్లాడుతున్నారే.. ఏ ఇష్యూ మీద బాలకృష్ణ బిల్డింగ్ నుంచి ప్రభాస్‌కు తనకు సంబంధం ఉందని ప్రచారం జరిగిందో, దానిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అదే ఇష్యూని మీ సాతాను సైన్యం సోషల్ మీడియాలో వాడుకోలేదా అని నిలదీశారు. నాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఏ రోజైతే కేసు పెట్టానో ఆ రోజే నేను ప్రభాస్‌ను ఇంత వరకు చూడలేదని చెప్పానని షర్మిల స్పష్టం చేశారు.

## కిడ్నీ బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత




షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా రూ. 1.20 లక్షల చెక్కు పంపిణీ

మన సాక్షి గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

నందిగామ మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ చారి అనే యువకుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆయనకు రూ. 1,20,000 మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన క్యాంపు కార్యాలయంలో బాధితుడికి చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి మాజీ సర్పంచ్ రాజు గౌడ్, రాయికల్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి తుపాకుల శేఖర్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజల కష్టాలను తగ్గించడం తమ ప్రాధాన్యమని పేర్కొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి
## రాపోలు నీలావతి రూ. 12 లక్షల విరాళం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి శుక్రవారం రాపోలు నీలావతి భక్తురాలు రూ. 12 లక్షల చెక్కు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 12 లక్షల విలువగల వెండితో స్వామి వారికి గర్భగుడిలో ప్రాణమఠం చేయించడానికి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఆలిండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్, ఆలయ పూజారి ప్రమోద్ ఉన్నారు.

# శివలింగ ధ్వంసంపై కఠిన చర్యలు
# తీసుకోవాలని డిమాండ్







### షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ సూచన

### మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలోని బసవన్న దేవాలయంలో శివలింగం ధ్వంసం చేయడం తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ఈ సంఘటనను మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ స్వయంగా పరిశీలించి, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చైర్మన్ వ్యాఖ్యలుహిందూ మనోభావాలు దెబ్బతినడంపై ఆవేదన: దేవాలయాలపై ఈ తరహా దాడులు హిందువుల మనోభావాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ స్పందనపై విమర్శ: ఈ దాడుల విషయంలో ప్రభుత్వం మౌనం వహించడం విచారకరమని, హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టడంలో విఫలమవుతోందని విమర్శించారు. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం: “ఈ ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. హిందూ దేవాలయాలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేయాలి” అని నరేందర్ హితవు పలికారు. ప్రజల్లో ఆందోళన ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు మరియు ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో హిందూ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను తక్షణమే పట్టుకోవాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ చైర్మన్ సూచనలుదేవాలయాల భద్రత కోసం ప్రత్యేక సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హిందూ దేవాలయాలపై దాడులను నియంత్రించడానికి ప్రభుత్వ నిబంధనలను పునర్విమర్శించాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హిందూ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసి దేవాలయాల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి.

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్: బీఆర్ఎస్ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అదానీ అంశంలో కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఒక విధంగా, తెలంగాణలో మరో విధంగా మాట్లాడుతున్నారని, ఇది రెండుముఖ ధోరణి అని ఆయన ఆరోపించారు. కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, “అదానీని అవినీతిపరుడు అని విమర్శించే రాహుల్ గాంధీ, అతనితో తెలంగాణ కాంగ్రెస్ చేసుకున్న ఒప్పందాలపై మౌనంగా ఎందుకు ఉన్నారు?” అని ప్రశ్నించారు. అదానీతో సంబంధాలపై తక్షణమే తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విమర్శల ముఖ్యాంశాలు: “అదానీ విషయంలో మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలు ఒప్పందాలు రద్దు చేసుకోగలిగితే రేవంత్ రెడ్డి ఎందుకు చేయలేకపోతున్నారు?” అని ప్రశ్నించారు. ”అదానీతో గజదొంగ అన్న రేవంత్, తెలంగాణలో మాత్రం అతనికి గజమాల వేస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ రెండుముఖ ధోరణిని వెల్లడిస్తోంది.””స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుండి రూ.100 కోట్లు తీసుకోవడం సరైందా? రాహుల్ గాంధీ దీనిపై జవాబు చెప్పాలి.”అదానీపై విరుచుకుపడే రాహుల్ గాంధీ, తెలంగాణలో అదానీతో వ్యవహారాలను సజావుగా కొనసాగించడం విచిత్రమని అన్నారు. కేటీఆర్ ఇంకా పేర్కొన్నారు, “తెలంగాణ ప్రభుత్వం అదానీకి ఎలాంటి వ్యాపార అవకాశాలు ఇవ్వలేదని, అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం అతనికి ఎర్రతివాచీ పరచిందని” అన్నారు. అదానీ వ్యవహారం భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసిందని, దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విచారణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కేటీఆర్ చేసిన ఈ విమర్శలు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారాయి, మరియు కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ కొట్టాయి.




## జన్వాడ మండల పరిషత్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ప్యూరి ఫై వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంఈఓ సయ్యద్ అక్బర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: ఆరోగ్యం బాగా ఉంటేనే విద్యార్థులు బాగా చదవగలరని ఎంఈఓ సయ్యద్ అక్బర్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడ మండల పరిషత్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో హబ్సిగూడ చారిటబుల్ ట్రస్ట్ అందజేసిన ప్యూరి ఫై వాటర్ ప్లాంట్ ను కమ్యూనిటీ ప్యూర్ వాటర్ డెవలప్ మెంట్ సీఈవో అపరాజిత తో కలిసి ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యూరిఫై నీటిని తాగడం ద్వారా ఆరోగ్య సమస్యలు రావని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఏపీసీ సభ్యురాలు నర్సమ్మ, మాజీ ఎంపీటీసీ నాగేందర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీలత రాములు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం జాన్, జడ్పిహెచ్ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎంరిలీఫ్ పండ్ చెకుల పంపిణి

మన సాక్షి గొంతుక నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రతి నిధి



నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడవెల్లి రంగసాయి రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం గ్రామానికి చెందిన తోట కోటమ్మ భర్త సత్యనారాయణ కి సీఎంఆర్ఎఫ్ 60000 చెక్కు అందజేసిన నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మరియు పార్వతీపురం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో గుర్తుతెలియని తల, మొండెం వేరువేరుగా ఉన్న మృతదేహం లభ్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:

తల, మొండెం వేరువేరుగా ఉన్న గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ఆదర్శ పాఠశాల పక్కన గల ఓ సెప్టిక్ ట్యాంక్ లో శుక్రవారం సాయంత్రం తల, మొండెం వేరు వేరుగా ఉన్న గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహం గుర్తు పట్టనట్టుగా, నీటిలో బాగా తడిచి ఉంది. జీన్స్ ప్యాంటు బెల్ట్ ధరించి, బూట్లు వేసుకుని ఉన్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సీఐ పేర్కొన్నారు. పోలీసులు మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు



# దసరా ఉత్సవాల్లో పాల్గొన్న
# మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి

గిరిజనుల దసరా ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట మండలం లోని మొదల కుంట తండాకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పాతులూర్ శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. మొదల కుంట తండాలోని ఆలయంలో జగదాంబ మాత ను, సేవా లాల్ మహారాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం శంకర్ నాయక్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలోపాల్గొన్నారు. మొదల పాల్గొన్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్ అప్ప, గౌస్, నరేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, గణేష్, లక్ష్మణ్ విట్టల్, ఆబేద్ హుస్సేన్, గిరిజన సోదరులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.





# భవన నిర్మాణ కార్మికులకు

## మౌలిక సదుపాయాలు కల్పించాలి:

, భవన నిర్మాణ కార్మిక , రాష్ట్ర కౌన్సిల్‌కు నర్రగిరి ఏకగ్రీవ ఎన్నిక






హైదరాబాద్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు, రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి హైదరాబాదులో జరిగిన భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు.పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు పనిస్థలాల దగ్గర కనీస మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.అవసరమైన సదుపాయాలలిటాయిలెట్లు,తాగునీరు,ఐదు రూపాయల భోజన,విశ్రాంతి కోసం వసతులు"ఈ సదుపాయాలు కల్పించడం ద్వారా కార్మికు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి" అని ఆయన తెలిపారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని పర్వతాలు వెల్లడించారు.నర్రగిరి, శంషాబాద్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక నాయకుడు, రాష్ట్ర కౌన్సిల్‌కు ఎన్నికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాపాడటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.భవన నిర్మాణ కార్మికుల డిమాండ్లు:. పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.. భోజన పథకాలను కార్మికులకు అందుబాటులోకి తేవాలి.. కార్మికులకు భద్రత, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.4. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాలని ఏకమతం అయ్యారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కోసం చర్యలు తీసుకోవాలని సభ్యులు నిర్ణయించారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు

## సచివాలయంలో ఏర్పాట్లు వేగవంతం: సీఎం రేవంత్ రెడ్డి పరిశీలన

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో



హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శుక్రవారం నాడు పరిశీలించారు. డిసెంబర్ 9న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో, పనుల పురోగతిని సమీక్షించారు.పరిశీలన సందర్భంగా, సీఎం రేవంత్ రెడ్డిపని పురోగతిని సమీక్షించారు: విగ్రహ నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పని చేస్తున్న కార్మికులను పలకరించారు: వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వారి ఆరోగ్యం మరియు భద్రత కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.సమయపాలనపై దృష్టి: ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు అన్ని పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించేందుకు ప్రతీకగా నిలవనుందని, ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రగతికి మరో మెట్టుగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.డిసెంబర్ 9న ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సర్వం సిద్ధంగా చేయాలని, ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రజల గర్వకారణంగా నిలుస్తుందని సీఎం వెల్లడించారు.



# బీసీ సేన పరూక్‌నగర్ కమిటీ ఎన్నిక:

## అధ్యక్షుడిగా కుమ్మరి మల్లేష్ నియామకం

మన సాక్షి గొంతుక /షాద్ నగర్ షాద్‌నగర్ నియోజకవర్గంలో యాదాద్రి హోటల్ ప్రాంగణంలో బీసీ సేన ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, నడికూడ రఘునాథ్ యాదవ్, మరియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, నందిగామ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.1. బీసీలకు రాజకీయ చైతన్యం అవసరం:జండా మోసేవారి స్థాయిలోనే ఉండకుండా, జండా ఎగరవేసే స్థాయికి రావాలని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పేర్కొన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజ్య స్థాపన సాధించడమే లక్ష్యమని తెలిపారు.2. రిజర్వేషన్లపై నడికూడ రఘునాథ్ వ్యాఖ్యలు:అగ్రవర్ణాల జనాభాకు తగ్గ వాటా ఇవ్వాలి. మిగిలిన వాటిని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పంచిపెట్టడం న్యాయమని అభిప్రాయపడ్డారు.3. పరూక్‌నగర్ కమిటీ కొత్త బాధ్యతలు:అధ్యక్షుడిగా: కుమ్మరి మల్లేష్ఉపాధ్యక్షుడిగా: సాయి కుమార్ప్రధాన కార్యదర్శిగా: శ్రీధర్సహ కార్యదర్శిగా: పోలేమోని శివ కుమార్కోశాధికారిగా: చక్కటి లింగంబీసీ సేన లక్ష్యాలుపొలిటికల్ పవర్ సాధన: బీసీ సామాజిక వర్గానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించి, వారి హక్కులను సాధించడంపై దృష్టి.సమాజంలో చైతన్యం: బీసీ వర్గాలకు ఉన్నత శ్రేణిలో స్థానం కల్పించడానికి ఉద్యమాల ద్వారా మార్పు తేవడం.కార్యక్రమంలో పాల్గొన్న వారు:బీసీ సేన నాయకులు శ్రీశైలం, శివ రాజు, మహేష్, రాజేష్, కిట్టు, శ్రీను, బాలు, నర్సింహా, మరియు జన చైతన్య సమితి మల్లేష్ ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సమావేశం బీసీ వర్గాల ఉద్ధరణకు కీలకంగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కొందుర్గులో రోడ్డు ప్రమాదం:

## ద్విచక్ర వాహనదారుడి దుర్మరణం

మన సాక్షి గొంతుక /షాద్ నగర్



కొందుర్గు మండలంలోని పేపర్ కంపెనీ సమీపంలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మల్లేష్ అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. మృతుడు కొందుర్గు గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు.సంఘటన వివరాలు:ప్రదేశం: పేపర్ కంపెనీ సమీపం, కొందుర్గు మండలం.ప్రమాద కారణం: ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఆగి ఉన్న లారీని ఢీకొనడం.పరిణామాలు:ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ప్రమాదం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని మరింత గట్టిగా గుర్తు చేసింది.

# షాద్‌నగర్ మార్కెట్ కమిటీ

## నూతన పాలకవర్గం నియామకం

మన సాక్షి గొంతుక /షాద్ నగర్





షాద్‌నగర్ ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ కమిటీకి కొత్త పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.చైర్‌పర్సన్, వైస్ చైర్మన్,చైర్‌పర్సన్: ఎ. సులోచన (కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ. కృష్ణారెడ్డి సతీమణి)వైస్ చైర్మన్: మహ్మద్ అలీఖాన్ బాబర్,మార్కెట్ డైరెక్టర్లుగా నియమితులుమొత్తం 12 మంది డైరెక్టర్లుగా నియమించబడ్డారు:కొర్ర రవి, ఎ. బాలశౌరి రెడ్డి చాకలి నర్సింలు,జానంపేట సురేష్ సి. వెంకట నర్సింహ్మారెడ్డి,చిత్రగారి మల్లయ్య,చెదురువెల్లి భాస్కర్ గౌడ్. త్రిప్పిశెట్టి కర్ణాకర్,పంది వెంకటరెడ్డిలాహౌటి భరత్,కక్కునూరి సందీప్ కుమార్, తాడిశెట్టి నవీన్ కుమార్. ఇతర సభ్యులు,కమిటీలో పీఏసీఎస్ చైర్మన్‌లు, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, పాద్నగర్ కల్చర్ డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్‌లు కూడా సభ్యులుగా ఉంటారు.ప్రభుత్వ ఉత్తర్వులుఈ నియామకాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకంతో ప్రాంత రైతులు, మార్కెట్ అభివృద్ధి కాంక్షించిన దిశగా వేగంగా చర్యలు చేపట్టబడతాయని ఆశ వ్యక్తమవుతోంది.

# నాగిళ్ల నరసింహ అంత్యక్రియలకు ఆర్థిక సాయం

## అందజేసిన వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్

మన సాక్షి గొంతుక /షాద్ నగర్



కేశంపేట మండలం లింగందున గ్రామానికి చెందిన నాగిళ్ల నరసింహా అంత్యక్రియలకు షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ రూ.5000 ఆర్థిక సాయం అందించారు.పరిస్థితి వివరాలు,నాగిళ్ల నరసింహా గత కొంతకాలంగా పేరలసిస్ వ్యాధితో బాధపడుతూ, గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని తన కుమారుల నివాసంలో మృతి చెందాడు.పరామర్శ,శుక్రవారం వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, మృతుని కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించి, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.సమాజ సేవకు నిదర్శనం షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ ఈ చర్యతో బాధిత కుటుంబానికి చేయూతనిచ్చి, తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ ఘటన గ్రామస్థుల దృష్టిని ఆకర్షించి, స్థానికంగా ప్రసంశనీయంగా నిలిచింది.

# సోషల్ మీడియాపై ప్రత్యేక

## దృష్టి పెట్టిన హైదరాబాద్ పోలీసులు

మన సాక్షి గొంతుక /షాద్ నగర్




హైదరాబాద్ పోలీసులు అసభ్యకరమైన మరియు అభ్యంతరకరమైన సోషల్ మీడియా పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమయ్యారు. సైబర్ పెట్రోలింగ్ ద్వారా పోస్టులపై నిఘాను మరింత బలపరిచారు.ఇంకా ఏమి జరిగింది?అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారి విషయంలో కేసులు నమోదు చేస్తున్నారు.నిఘాలో చిక్కిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులు, సాధారణ ఉద్యోగులు, చిరు వ్యాపారులు ఉన్నారు.తమ క్షణికావేశంలో పెట్టిన పోస్టులే కారణమని బాధ్యులు చెప్పినా, పోలీసులు ఇకపై ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.కేసుల పెరుగుదల:వివిధ ప్రాంతాల్లో ఇలాంటి కేసులు నమోదు అయ్యాయి.నేరస్తులను రిమాండ్‌కు తరలించడం జరుగుతోంది.పోలీసుల హెచ్చరిక:హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై-కమిషనరేట్ పోలీసు అధికారులు సోషల్ మీడియా వేదికగా అవహేళన, అసభ్యకర ప్రచారానికి తావు ఇవ్వనని హెచ్చరించారు.ప్రజలకు సూచన:సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలి.చట్టం ఉల్లంఘించే విధంగా పోస్టులు లేదా కామెంట్లు చేసే ముందు ఆలోచించాలి.సైబర్ నిఘా పెరుగుతున్నందున దుష్ప్రచారాలకు లొంగవద్దు.ఈ చర్యలు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడంలో భాగమని అధికారులు వివరించారు.

# కేటీఆర్ పై నంద్యాల పుల్లారెడ్డి విమర్శలు



మన సాక్షి గొంతుక /షాద్ నగర్ షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల పుల్లారెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సభ్యుడు కేటీఆర్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా, కేటీఆర్ తన తాజా ట్వీట్లపై మండిపడిన ఆయన, “పాత చింతకాయ పచ్చడి ముచ్చట్లు బంద్ చెయ్” అని కేటీఆర్ పై వ్యాఖ్యానించారు.కేటీఆర్ ట్వీట్లపై మండిపడిన పుల్లారెడ్డి,కేటీఆర్ వరుసగా ప్రభుత్వంపై ట్వీట్లు చేస్తూ విమర్శలు చేస్తున్నందుకు పుల్లారెడ్డి వ్యతిరేకం తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజల పాలనను, ముఖ్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశంసించారు.”ఇందిరమ్మ రాజ్యం” పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను వివరించి, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు.రైతు సంక్షేమం, మహిళల హక్కులు మరియు రుణమాఫీ వంటి పథకాలు రేవంత్ ప్రభుత్వం తీసుకొస్తుందని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వపు ఫలితాలు నిస్సందేహంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉంటాయని పేర్కొన్నారు.కేటీఆర్ పై విమర్శలు చేస్తూ, టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని “కమీషన్ల ప్రభుత్వం” అని విమర్శించారు.రేవంత్ ప్రభుత్వంపై నమ్మకంకేటీఆర్ వంటి నాయకుల పదచారణలు తెలంగాణ ప్రజల కోసం పని చేయడం కంటే, ఆత్మగౌరవాన్ని పరిగణనలో పెట్టాలని పుల్లారెడ్డి చెప్పారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసేవ కోసం కొత్త మార్గాలను తీసుకోవాలని అన్నారు.రేవంత్ ప్రభుత్వానికి సమయం అవసరమని, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.నిర్ణాయక సమయం:కేటీఆర్ రాజకీయంగా విమర్శలు చేస్తూ జైలుకు వెళ్లే గతిని చేరుకుంటారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అంతిమంగా, కేటీఆర్ పై తీవ్రమైన అభిప్రాయాలను వ్యక్తం చేసిన నంద్యాల పుల్లారెడ్డి తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల అంగీకారం మరియు నమ్మకం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రంగారెడ్డి జిల్లా సమావేశం



మన సాక్షి గొంతుక /షాద్ నగర్ శంషాబాద్ లో ఎలెంటి హొటల్ వద్ద తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.పాలమాకుల జంగయ్య:రజక వృత్తిదారుల సమాఖ్యను బలోపేతం చేయాలని కోరారు.రజకుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.బొడ్డుపల్లి కృష్ణ, (రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)ఎస్సీ జాబితాలో రజకులను చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారులకు నెలకు 4000 రూపాయల పింఛన్ ఇవ్వాలని సూచించారు.రజకులపై జరుగుతున్న దాడులకు నివారణ కోసం సాంఘిక భద్రత చట్టం తీసుకురావాలని,చెప్పారు.రాజ్యంలోని 250 యూనిట్ల కరెంటును 500 యూనిట్లకు పెంచాలని అభ్యర్థించారు.మోడరన్ ధోబి గట్లను పూర్తిగా అమలు చేయాలని మరియు సొసైటీలకు నిధులు మంజూరు చేయాలని అన్నారు.పెట్టిన డోపిగట్లకు నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి సమాఖ్య నిర్మాణ బాధ్యులు, బాతరాజు నరసింహ, తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిళ్ల జోజి, ఓరుగంటి కృష్ణ, సహాయ కార్యదర్శి దండు నిరంజన్, దిడ్డి వెంకన్న, అక్కన్న, పెళ్లి జంగన్న ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.సంస్థలో కొత్త ఎన్నికలు:కన్వీనర్ గా పగిళ్ల జోజి, కో కన్వీనర్ గా కేతరాజు నరసింహ మరియు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ఆహ్వానం

మన సాక్షి గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బావమరిది నర్సింహ కూతురు సౌమ్య వివాహం కోసం మంత్రి శ్రీనివాస్ రెడ్డికి షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ఆహ్వానం అందించారు. బుధవారం హైదరాబాద్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకొని తన కోడలి వివాహానికి ఆహ్వానించారు. వచ్చె ఆదివారం 24వ తేదీన షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్లో జరిగే వివాహ వేడుకకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే శంకర్ వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, సుదర్శన్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, ముబారక్ ఖాన్, సయ్యద్ ఖదీర్, సీతారాం తదితరులు ఉన్నారు.

# ఊరు బాగు కోసం తన వంతు సహకారం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం అని జనగామ డి సి సి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.జనగామ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లెల్ల సిద్ధారెడ్డి సతీమణి స్వర్గీయ జిల్లెల్ల అరుణ జ్ఞాపకార్థం స్టేట్ కాజ్ గ్రేట్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతోరూ.8 లక్షల విలువగల వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లెల్ల సిద్ధారెడ్డి తో కలిసి ప్రారంభించారు . ప్రభుత్వ దవాఖానాలో బెడ్లు, గ్లూకోజ్ స్టాండ్లు, వీల్ చైర్లు,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిరాక్స్



మిషన్,వాటర్ ప్లాంట్, గ్రామపంచాయతీకి 80 స్ట్రీట్ లైట్లు, రూ.8 లక్షలు విలువచేసే వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం గొప్పదని, ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నెన్నో చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామ ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించినమని, రానున్న రోజుల్లో ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తామని దీనికి కొమ్మూరి ప్రతాపరెడ్డి స్ఫూర్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు శివరాజ్ యాదవ్, నల్ల నాగుల శ్వేతా వెంకన్న, చెంచారపు శ్రీనివాసరెడ్డి, బచ్చన్నపేట సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, జంగిటి విద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి, జంగిటి నరేష్, ఆముదల మల్లారెడ్డి,ఎండి మసూద్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి,అక్కిరెడ్డి శ్రీధర్, శ్రీధర్ రెడ్డి, గణపురం నాగేష్, నాయకులు గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్,వేముల బాలరాజు, నల్ల మహేందర్, ఎద్దు హరీష్, దిడిగా రమేష్,అల్వాల రమేష్, చేవుల రాజేష్, బోయినికొండ స్వామి,పర్వతం యాదగిరి, సిరిపాటి రామదాసు,చింతల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.